శుక్రవారం రాత్రి

వేదాంత గ్రంథమాల

9 [illegible] 15 [illegible] 0 4 [illegible]

9 [illegible]

10 [illegible] 0 2 0

11 [illegible] 0 1 0

12 [illegible] 0 2 0

13 [illegible] 0 [illegible] 0

14 [illegible] 0 2 0

15 [illegible] 0 5 0

16 సూర్యశతకము [illegible]

17 [illegible] 0 10 0

18 [illegible] 0 4 0

19 [illegible] 0 4 0

20 [illegible] 0 2 0

21 [illegible] 1 0 0

22 [illegible] 0 [illegible] [illegible]

[illegible]

భక్తచింతామణి

ఇది

రాజమహేంద్రవరమునందలి దొరతనమువారి

మొదటితరగతి కళాశాలయందు

నాంధ్రోపాధ్యాయులుగా నుండి

విశ్రాంతి నొందిన

వడ్డాది సుబ్బారాయునిచే

రచియింపఁబడి ప్రకటింపఁబడియె.

౧౨ వ కూర్పు.

రాజమహేంద్రవరము.

శ్రీ శ్రీకృష్ణా ముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడినది.

౧౯౨౧

సర్వస్వామ్యసంకలితము] [దీని వెల ౦-౫-౦

రెండవకూర్పు! విక్రమోర్వశీయము. చక్కనిఅచ్చు!



ఇది కాళిదాసమహాకవి విరచితమునకుఁ దెలుఁగు. అప్సరసయగు నూర్వశిని రాక్షసుఁడొకరుఁ డపహరించి యంతరిక్షమార్గమునఁ గొనిపోవు చుండఁగా నామెతోడిచెలికత్తెలమొఱ్ఱవిని యాకాశగమనమునఁ బ్రావీణ్యము గల పురూరవశ్చక్రవర్తి యారక్కసు నక్కడంచి యామెను విడిపించిన కారణమునఁ బరస్పరానురాగ మంకురించి వారిరువురును వివాహము చేసి కొనిరి. ఈవిషయమే బహువిధచమత్కారములు గలుగునట్లుగా రసపోషణ ముచేసి యైదంకముల నాటకముగాఁ గవి రచియించినాఁడు. శృంగారరస ప్రధానమైనట్టి యీనాటకమునందలి భావములు మిక్కిలి పేశలములు. రస గ్రాహణలాలసుల కిది యవశ్యము పఠనీయము. ఏతన్నాటకమునందలి పద్య ములు మచ్చునకిట నొకటి రెండు చూపఁబడుచున్నవి.

దీనివెల రు. 0—8—0 అణాలు మాత్రమే!

తే. గీ. స్యందనక్షోభమునఁ జేసి యిందువదన
యంస మంసముతోడ రాపాడఁగాఁ
దలఁప నీభుజ మొక్కటే ధన్య మితర
మైనమే నెల్ల భూమికి నతిభరంబు. తృతీయాంకము.

చ. తొలకరినీలమేఘ మిది, దుష్టనిశాటుఁడు గాఁడు; దాన ను
జ్జ్వల మగునింద్రచాప మిది, సయ్యము దానవువిల్లు గాదు; కో
పలమును వర్షధార లివి, బాణపరంపర గాదు; మైఁడిగీ
టిలఁ దలఁపించు మించిది, ప్రాదీశ్వరి యూర్వశి గాదు రూఢిగా, చ. అం.

చ. కొడుకు మొగంబుఁ జూచి మదిఁ గుందకయుంటఁ జెందియుండఁగాఁ
బడఁతుక! నీవియోగ మనివార్యత నిప్పుడ సంభవించెఁగా!
మిడిమిడి గ్రీష్మతాపము శమింప నవాంబుదవృష్టిఁ గాంచి యు
ర్వుతజెట్టుపైఁ బిడుగు భీకరభంగిని బడ్డకైవడిన్. పం. అం

భక్తచింతామణి

కృత్యాది.

శ్రీమద్భూమసహస్రమండలవిభాసీ! సచ్చిదానందమూ
ర్తీ! మాయాపరికల్పితాఖిలజగచ్ఛ్రేణీ! దయాంభోనిధీ!
స్వామీ! నీమహిమంబు లానిగమముల్ వర్ణింప లేకున్నచో,
నే మూఢాత్ముఁడ నే మెఱుంగుదును? దండ్రీ! భక్తచింతామణీ. ౧

మ. వసుధం జేర యొకండు పెన్నిధి లభింపం బొంగి, యవ్యార్తి న
ర్వ్యామృత్యుఘ్నరసాయనంబు నొసరింపన్ సంభృతోత్సాహమా
నసుఁ డౌకైవడిఁ, గేవలాజ్ఞమతికిన్ నా కబ్బెనీసేవ, వ్యా
ధ్యనుపద్యంబులఁ జాటుకొందుఁ; బరమాత్మా! భక్తచింతామణీ. ౨

శా. ఆగంథంబుల కెల్ల జీవము మహాత్మా! నీవు కావే? భవ
త్సాయుజ్యామృతతృప్తి నొందు ఫలముల్ గార్యంబు; లే నీవయిన్
భాగం బంతియు వైచి పౌరుషము యావచ్ఛక్తిఁ గావింతుఁ; బ్రా
పై రక్షింపవె సత్ప్రయత్నములు; దేవా! భక్తచింతామణీ. 3

మ. భయమో, మాంద్యమొ, విస్మయంబొ, మఱపో, వాక్కట్టొ, యేహేతువో
వయికిన్ గా నెదలోనఁ బుట్టుదలఁపుల్ బాహాటమై; యీశ్వరా!
దయసేయంగదె గాంగనిర్ఝరసదృగ్ధారాళవాగ్ధాటి, త
ద్రయాశక్తిన్ మణులట్లు వెల్వడ; ననంతా! భక్తచింతామణీ. ౪

భగవన్మహిమాదివర్ణనము.

శా. ఓ నిర్హేతుకజాయమానకరుణా! యో నిర్వికారప్రభూ!
యో నిర్వ్యాజపరోపకారసుకృతీ! యో నిత్య! యో నిర్మలా!
యో నానాంతరయామి! విశ్వసృజ! విశ్వోపాస్య! విశ్వాత్మకా!
జ్ఞానానందమయస్వరూప! వరదా! సద్భక్తచింతామణీ. ౫

మ. ప్రకటత్వద్గుణరాసులం గొలుచుచోఁ, బాథోధివార్బిందువుల్,
సకలక్ష్మాతలరేణువుల్, గగననక్షత్రంబు, లత్యంతసం
ఖ్యకు నొక్కొండుగ, పక్కకైనఁ బరమాత్మా! చాలునో, చాలవో?
యకలంకాంచదనంతభవ్యగుణధామా! భక్తచింతామణీ. ౬

మ. పదలాలిత్యము, నర్థగౌరవము, భావవ్యక్తి, సారస్యసం
పద, నానాద్భుతకల్పనల్, గలుగు కావ్యం బా కవిం బోలె, ని
న్నెదలో మెచ్చి నుతింపఁజేయదె భవత్సృష్టిప్రపంచంబు? ప్రొ
క్కెద, ముద్దాడెద, నీపదంబు లనురక్తిన్; భక్తచింతామణీ. ౭

శా. నాడుల్ వాఁగులు; రోమముల్ తృణలతల్; నానాస్థు లశ్మంబు; లీ
నాడన్ జేర్పున సంగ్రహించితివి విశ్వం బెల్ల మా మేనులన్;
జాడన్ నీవు మహాద్భుతక్రియుఁడ; వీచోద్యంబులం గన్న, నిన్
వీడం జాలని వెఱ్ఱివాఁ డయినఁ? దండ్రీ! భక్తచింతామణీ. ౮

మ. ఉదయంబందున మేలుకొల్పి, పగ లెంతో ప్రీతితోఁ బెంచి, రేల్
నిదురం బుచ్చుచుఁ జెక్కుమార్లు జగముల్ నిర్మించి, రక్షించి, యా
పద వొందింపుట, నీవినోద మని విస్పష్టంబుగా నిట్లు చా
టెదు గా ప్రత్యహ మెల్లవారలకుఁ; దండ్రీ! భక్తచింతామణీ. ౯

ఋతపుఁ

మ. పదుచుల్ వేడుక బొమ్మరిం డ్లిసుకలో బాగొప్ప నిర్మించి, చొ
ప్పడ ముగ్గుల్ రచియించి, యాడుకొని. యాపై నాటగొల్లంచుఁ గ
ట్టడముల్ పాడొనరించి పోవుగతి, వేడ్కల్ నీకు నీవిశ్వముల్
బాడమం జేసి, ధరించి, మాపుటలు సెప్పన్; భక్తచింతామణీ. ౧౦

మ. గొవముల్ మూఁటిని సంగ్రహించుకొని, బొగ్గం గాగమున్ గంధకం
బును బోరెన్ దగఁ గొల్లు వేసి, భువనంబుల్ మేటిలంకాపురుల్
గను నిర్మాణముఁ జేసి, ప్రోచి తుద కెల్లన్ రూపు మాయింతు వే
డ్కను, సృష్టిస్థితినాశకారణుఁడ వౌటన్; భక్తచింతామణీ. ౧౧

మ. ధూళినాథుండు నిజాంగకంబు లెటు లట్టుల్, లోకముల్ నీవు కా
కల మొత్తన్ వలెఁ దాల్తు, లో నడఁతు విచ్ఛామాత్రి; నీకుక్షిఁ జీ
మలు పుట్టం బలె నెన్నియో విమలు బ్రహ్మాండంబు; లాకాశముం
బలె నీ వంతట నిండి యుందు; పరమాత్మా! భక్తచింతామణీ. ౧౨

శా. నీసంకల్పమె సృష్టి; నీవు గనుఁగొంటే రక్ష; నీ వూరకుం
టే సంహారము సూ; మహాత్మ! యిటు గాఁ కీర్తింపు, యీసాగరం
బీసగ్వీద్భూతభూతకోటి, యిఁక వేరేలాగు సర్గంబు గా
నీ, సంరక్షణ గాని సేయఁ దర మౌనే? భక్తచింతామణీ, ౧౩

మ. ఎదురం దండముఁ జేతఁ బట్టుక, నిజాధీశుండు చూపట్టినన్,
దుదకున్ సేవకు లెట్టులో యతినిశకష్ముల్ గప్పి వర్తింతు; రే
మిది, వి స్మన్నుఁడుఁ గూడ కుండియును దండ్రీ! విశ్వ మింతైనఁ ద
ప్పదు నీయానతి; యద్భుతాంతమము; దేవా! భక్తచింతామణీ. ౧౪

మ. నిముసం బైనను విశ్రమింపఁ డొకచో నీ లజమితుండు; సం
ద్రము దా నించుక మేర మీఱదు; అగ్రత్వాణుండు వీచున్ సదా;
ఘుము సర్వంబు వహించు; నీరదము; వర్షం బిచ్చుఁ గాలానుసా
రముగా; నీ వతిచండశాసనుఁడ వౌరా! భక్తచింతామణీ. ౧౫

మ. జగ మన్యోన్యవిరుద్ధవస్తువులతో సంపూర్ణమై యుండియున్
దగవుల్, ధర్మము గల్గి వర్తిలుట కాధారంబు నీవే శివా!
తెగ సాధింతు మటంచు దుర్మదమునన్ బాపాత్ములే రేఁగినన్,
సిగవూ వాడఁగ నీవు సాధులకుఁ; దండ్రీ! భక్తచింతామణీ. ౧౬

మ. ఫలభారంబున వంగువృక్షములు గాపాడంగఁ బో టొగ్గవ
ట్టులు, ధర్మప్రతిపాలనైకరతిఁ గేడుల్మాఁదుపుణ్యాత్మ న
మ్మతి రక్షింతువు నీవ యడ్డపడి; తండ్రీ! ధర్మ మేపార మ
వ్వలనం దోడ్పడ వేచి యుండుదువు గావా? భక్తచింతామణీ. ౧౭

మ. కురియున్ వాన, గాలి, మబ్బులు, మెఱుంగుల్, గర్జలున్, గూడువై
ఖరి, బాగోగులు రాఁగలట్టితఱిఁ, దత్కార్యానుకూలంబుగా
ధరఁ బ్రోగయ్యెను నెక్కడెక్కడనొ నీతంత్రంబునన్; జిత్ర మె
వ్వారు నీచిత్తమెఱుంగ రాఘలము! దేవా! భక్తచింతామణీ. ౧౮

శా. నీకుం బ్రేమ సమాన మన్నిటియెడన్; నిక్కంబు సర్వేశ! యీ
లోకంబందు సమస్తజంతువుల కెల్లన్ నిత్య మాహార మీ
వే కావే దయసేయుచుండుదువు? తండ్రీ! యట్లు గాకున్న, మం
డూకం బేక్రియ రాతిలోఁ బ్రతుకుచుండున్? భక్తచింతామణీ. ౧౯

మ. శరదీపప్రభముండుటం బోలుగు జిక్కుల్ వోలె, చిక్కుల్, గ్రహో
త్కర, మెవ్వానిపవిత్రసన్నిధి నాకాశంబున న్వెల్గు వ
త్త్యురుతేజంబున, నట్టి నీనిరుపమజ్యోతిర్మయాకార మెం
తదదృష్టం గను యోగి; యెంతటిదిరా? భక్తచింతామణీ. ౨౦

మ. విలుఁ గొక్కండ పఖండ మీవ యభవా; వేవేల్గు, రేవెల్గు, చు
క్కలుఁ, గ్రొక్కారుమెఱుంగు, లర్చులు మొదల్గా వెల్గులెన్నన్నినీ
కళలే; యేకమునందుఁ దోఁచెడు ననేకంబుల్ భవన్మాయ; నీ
తెలివిన్ సర్వము నిన్నె కాఁదలఁతు బుద్ధిన్; భక్తచింతామణీ. ౨౧

భగవత్సేవ.



శా. వేదం బంతయు లక్షణం, బఖిల మాహైశ్వర్యంబు లక్ష్యంబు గా,
నాదిగ్రంథము నీ వొనర్చితివి సర్వార్థప్రదర్శంబుగా;
నో దేవా! యది లెస్సగాఁ జదువుధన్యుల్, సంశయాపేతులై
మోదం బొందుచు నిన్నుఁ గొల్తు రనిశంబుగన్; భక్తచింతామణీ ౨౨

మ. మనుజుల్ భిన్నపదస్థు లందఱకుఁ దా మధ్యాహ్నమం దెవ్విధిన్
గనుపట్టుం రవి నూటిగాఁ దలఁప నాకాశంబునం దెవ్విధిన్,
వినుఁ ధ్యానించెడువారి కెల్ల నెదుట నీరూపు చూపట్టు, నో
యనఘా! హృద్గగనంబునందు; మునివంద్యా! భక్తచింతామణీ. ౨౩

మ. పులకింపం దను వెల్ల జల్లుమని, యుప్పొంగంగ సర్వాంగముల్,
గళమున్ గద్గదికం దగుల్కొన, నడంకం గాలుసేతుల్, ముద
శ్రులు ముత్తెంబులవోలె రాల, నెదురం జూపట్టుచున్నట్టి నిన్
గొలువం గల్గునతండు యోగియె యగుంగున్; భక్తచింతామణీ. ౨౪

శా. రారాజున్ నినుఁ గొల్పఁగోరవము, భూరాజుల్ భజింపంగ నే
లా రా సేయుచు? సార్వభౌములును బాదాక్రాంతులై మామలన్
దా రారాధన సేఁత నిక్కనిదియు కాదా; మేఁకయుం సింగపుం
గారుణ్యంబునఁ గాన నిర్భయ మగుం గా? భక్తచింతామణీ. ౨౫

మ జలధిం గాలినడం దరించు, ఘనపాషాణంబు దేలిఁచు, నం
జ్జ్వలదగ్నిం గమలాకరాంతరమునోజం జొచ్చి యేతెంచు, ని
శ్చలభక్తిన్ నిను నమ్మి కొల్చునతఁడో సర్వేశ! నీసేవకా
బలికిం దుష్కర మున్నదే యొకటి? దేవా! భక్తచింతామణీ. ౨౬

శా. పాపారణ్యదవానలంబు, శుభకృత్ప్రారంభబీజాంకుర
శ్రీపర్జన్యము, కామరోషముఖవైరిస్తోమభృద్దారుణం,
బాపద్ధ్వాంతవిభాకరోదయము, మోక్షానందకందం, బహో!
నీపాదస్మరణంబు జీవులకుఁ; దండ్రీ! భక్తచింతామణీ. ౨౭

మ. తలిదండ్రుల్ బలెఁ దక్షలోఁ గొనుచు వాత్సల్యంబునం బోచితు, నె
చ్చెలియుం బోలె సుధామయోక్తులను మానేమం బెఱింగింతు; కే
వలధర్మప్రభువట్లు నీప్రజలయిబ్బందుల్ దొలంగింతు; ని
న్నెలమిం గొల్వమి మాయభాగ్యదశ గాదే? భక్తచింతామణీ. ౨౮

శా. దేవా! నీ వోసరింతు శత్రు లని భీతిం జెంది, నీపాదముల్
సేవింపన్ దలపోయుకుండెఁ, గరుణాసింధూ! భవత్ప్రాణిర
క్షావైదుష్య మనుక్షణం బనుభవజ్ఞానంబునం గంచుఁ, బ్రే
మావిర్భూతిన నిన్నుఁ గొల్చుట వరం బౌ; భక్తచింతామణీ. ౨౯

మ. తనుఁ బోషించెడుతల్లిదండ్రులరొడన్, దన్నేలుభూపాలుపా
లను, దన్ దిద్దెడునొజ్జపట్లఁ, దనకున్ లగ్గించుసన్మిత్రుచోఁ,
దనతో డైనుపకారిక్రేణి, నెన రొందన్ నేర్పఁగా నీ ప్రయో
జన మస్మత్పరిచర్య నీకుఁ; బరమేశా! భక్తచింతామణీ. ౩౦

శా. ధ్యానంబుల్. తపముల్, జపంబులు, మహాదానంబులున్, దీర్ఘసే
వానిష్ఠానియమాదు లంతగ భవద్భావంబు రంజింప లే,
వానందాశ్రునిమీలితాక్షుమును, సర్వాంగీణరోమాంచ మూ
నీనిశ్చలభక్తిపోలికను; దండ్రీ! భక్తచింతామణీ. ౩౧

మ. పడిపేసంగి, కడారి, బగ్గుమను పెండలన్, మట్టమధ్యాహ్నమ
ప్పుడు, డుదన్యార్దితుఁ డైనపాంథుఁ డమృతంబున్, నీడయే, గోరునై
పడి, సంసారమునందుఁ దాపముల కోర్వన్ లేనిమర్త్యుండు, నీ
యడుగుల్ దక్క, మఱేమి గోరఁడు గదయ్యా? భక్తచింతామణీ. ౩౨

శా. ఏనుం గెక్కినవాఁడు కుక్కలకుఁ దా నేరీతిగా జంకక
త్యానందంబున నేఁగునో, యటు తనూయాత్రన్, జగన్నాథు ని
న్నే నిక్కంపుసహాయుఁ గాఁ గొనువఁడుం డేయాపదల్ వచ్చినన్
వానిన్ లక్ష్య మొనర్పఁ డించుకయుఁ? దేవా! భక్తచింతామణీ. 33

మ. కవచంబున్ ధరియించి, మేని కది మేల్కాపౌను గాకుండు నా
పావమందున్? హృది నిన్నుఁ దాలిచిన, భూమ్యాకాశ తేజఃపయః
పవనోద్భూతచరాచరంబులను నేభంగంబు దేహాత్మలం
దవ; నిన్నంటియు మిందు నందుఁ; బరమాత్మా! భక్తచింతామణీ. 34

శా. నాసామర్థ్యము గన్న, నాదెసఁ గనన్, నాయోగ్యతల్ గాంచినన్,
నాసంసారము గన్న, నామనసు గన్నన్, నాగతుల్ గాంచినన్,
నీసాంగత్యము, నీసహాయతయుఁ, దల్లీ! ముఖ్యమం చెంచన
య్యా? సర్వేశ్వర! నాకు నన్ దలఁపు; దేవా! భక్తచింతామణీ. 35

మ. అయయో! నిన్ను దెలుంగ కున్నఁ, బరమాత్మా! మాకు ధర్మప్రవృ
త్తి, యధర్మప్రనివృత్తి, కష్టసహనక్షేమాక్తి, యాపన్నివృ
త్తియుఁ, దాపత్రయశాంతి, యభ్యుదయభూతిప్రాప్తి, సత్యానుర
క్తి, యసత్యాతివిరక్తి, ముక్తియును గద్దే? భక్తచింతామణీ. 36

మ. నిను నే మిత్రునిఁగాఁగఁ జేసికొనినన్, నిక్కంబు. లోకంబులో
నను నా కెవ్వఁడు శత్రు వుండఁ; డఖిలాంతర్యామి వీవే కదా?
యనఘా! నా కపు డెందు నేయిడుము సంప్రాప్తించినన్, భీతి నొం
దను; నీ వెల్లెడఁ దోడ నుందు; పరమాత్మా! భక్తచింతామణీ. 37

మ. ధనికుం డార్జనరక్షణవ్యయములన్, దైన్యంబునం బేదయున్,
జను లిట్లందఱు దుఃఖ మెల్లఁ గొనఁగా, సౌఖ్యంబు, నానందమున్
బని లేకెక్కడ, నిన్నె చేరుకొని; నీపాదంబు లేఁ గొల్తు; నా
నిని తీతంబుగ నాకు నీఁగదవె; తండ్రీ! భక్తచింతామణీ. 38

శా. నీకారుణ్యము నాపయిం గలుగుపోఁగాకెం, బెద్దకాలంబు నే
నీకు న్నిశ్చలభక్తి సేయుటలరూ; నీచిత్తమే వచ్చినన్,
నాకోర్కుల్ నెఱవేర్తు వాతుణమ యత్నం బేమి లేకుండనే;
నీకై జంకను; నాకు నే వెఱతుఁ; దండ్రీ! భక్తచింతామణీ. ౩౯

మ. త్వరతో నీవు మదీప్సితార్థము ఫలింపం జేయ వే దంచు నేఁ
బరుసం బాడ నిరాశతోడ; నెద విశ్వాసంబు వీడన్; నిరం
తరమున్ నిన్ ధృతిఁ గొల్చువాఁడఁ, బ్రభుచిత్తం బెత్తఱి స్వామ్యునో!
కరుణాబంధుఁడవు, ధర్మమూర్తి వకలంకా! భక్తచింతామణీ. ౪౦

మ. తరువల్ల్యాదుల పైనపుష్పఫలపత్రింబుల్, నదీతోయముల్,
పరిగా నక్కఱ కబ్బునయ్య? యవి యో స్వామీ! పరాధీనముల్;
గరిమన్ భక్తిరసాభిషేచనము నేఁ గావించి, యమ్లానవ
త్సరసీజార్పణ నీకొనర్తుఁ; బరమాత్మా! భక్తచింతామణీ. ౪౧



సానుతాపప్రార్థనము.



మ. జననీగర్భములోన నుండఁగ విదేశం బేగి, పెక్కేండ్లకున్
జనుదేఁ, దండ్రిని గాంచుబిడ్డవలె, నీసంబంధమున్ ముందు నేఁ
గన కీవేళ నెఱింగి, స్నేహభయశంకాముత్త్రపాశ్చర్యభా
జనమై నిల్చితిఁ; జేఁ దీసికొనవే, సద్భక్తచింతామణీ. ౪౨

మ. జవమం దిచ్చినసొమ్ము దుష్క్రియల వెచ్చంపెట్టి, రోగార్తుఁడై,
తమఁ బ్రోవం బతిమాలుపుత్రుగతి, బోధం బెల్ల దోషైకత
త్రనలం బొన్పి, మహాపరాధి నయి సంతాపించెదన్ దీనతన్;
నినుఁ గాపాడెదనో దఱుందు మనుజుల్; తండ్రీ! భక్తచింతామణీ. ౪౩

మ. మనుజుండై పశు వౌటకంటెఁ బశుజన్మం బెచ్చు; నీ వట్లు గా
విని బుట్టించితి వట్లు చేయు టది; హా! నిర్భాగ్యతన్ జ్ఞాన మె
ల్లను వ్యర్థ్యస్తముఁ జేసి నీ విధుల నుల్లంఘించెదన్ నేను; దం
డన కర్హుండను బ్రోవవే నను దయన్; సద్భక్తచింతామణీ. ౪౪

శా. సేవింతున్ భవదీయపావనలసచ్చింతానుపానంబుతో
దేవా! మందు; నవామయత్వముఁ బ్రసాదింపంగదే మేనికిన్;
బాహ్యవ్యగ్రత్వముపాపు గల్గినను, దాహం జేర్చునే వృక్షమున్?
నీ వుండన్ హృది, నాకు వ్యాధిభయ మున్నే? భక్తచింతామణీ. ౪౫

శా. వాతో నిత్యముఁ బథ్యపుస్తకులన్ వంటం దొరంగొంటి, వ
య్యో! తండ్రీ! యసమర్థప్రేమయిది; నే నుల్లాఘుఁడం గాని నీ
చేతోవీథిఁ దలంచినంతనె? ప్రభూ! చేకూర్పవే సద్రసా
పేతాన్నంబు నివేదనం బిడి కొనన్ నే; భక్తచింతామణీ ౪౬

శా. స్వాదుల్ చేఁదులు సేర్చి నీ యెదురఁ గుప్పల్ వోయఁ బం, డ్లందులో
జేఁదుల్ మేము భుజించి, ఘోరరుజలం జే టొందుచున్నాము; నీ
పాదధ్యానసుధారసం బొకటి దప్పన్ వాని కేమందు లే;
దో దేవా! యది గ్రోల్చి కావవె; కృపాళూ! భక్తచింతామణీ. ౪౭

శా. పాముల్ గప్పలఁ బట్టి మ్రింగుగతి మాపాపంబులే వ్యాధులై,
మా మేనుల్ కబళించుచుండ, విడిపింపం జాలి వీక్షించుటల్,
మామీఁదన్ దయ లేదియో, పసులహింసల్ నీవినోదంబులో,
స్వామీ! కానవె, యార్తరక్షకుఁడవు గావా? భక్తచింతామణీ. ౪౮

మ. కరముల్ దుర్గ్రహణాదికర్మముల, నాల్కల్ తుచ్ఛదుర్భాషలన్,
శ్రవణంబుల్ చనఁగానిచోట్లఁ జనుటన్, జక్షుస్త్వగాదీంద్రియా
త్కారమున్ దుర్నయవృత్తులన్, హృదయముల్ క్రౌర్యాదులన్, మైలయెఁ;
బరిశుద్ధత్వ మొసంగు మాకు నిన్నుఁ గొల్వన్; భక్తచింతామణీ. ౪౯

శా. క్షేత్రస్వామిని జూడ కుబ్బి పశువుల్ చే న్మేయఁ బడ్డట్లు, మా
నేత్రాదీంద్రియముల్ దురాశలను దుర్నీతిం బ్రవర్తించు, వి
శ్వత్రాణుం బరమాణురూపు, నినుఁ గాంచన్ లేక; నిర్దోషచా
రిత్రా! నన్ జెఱఁ బెట్టకే కరుణఁ; దంద్రీ! భక్తచింతామణీ. ౫౦

శా. నానాభంగుల దుర్మదేంద్రియకరీంద్రంబుల్, దురాశావశా
ధీనస్వాంతములై వశంపడక వర్తించున్; సదా త్వత్కృపా
లానంబం దను గాగశృంఖలలతోడన్ వాని బంధించి, వి
జ్ఞానాంకూరపరాంకుశం బొసఁగవే; సద్భక్తచింతామణీ. ౫౧

మ. కలువల్, దామరపూవులన్, మదుఁగులోఁ గన్గొంచు బాలుండు, లోఁ
గలలోఁ దెంచక, వాని కందు దిగ ముక్కుల్ వేయుచందంబునం,
బలుసంసారమునందు భోగపరతన్ మగ్నుండనై, మోహాప
ల్లులఁ దొల్కొంటిని; నుద్ధరింపవె కృపాళూ! భక్తచింతామణీ. ౫౨

మ. జలధిం బోయెడునావచందమున సంసారంబునం దొక్కమా
ఱలమి న్నంధుచుఁ, గూలుచున్ మగల, సర్వావస్థలందున్ భయం
బలమంగా, నెపు డేమి మూఁడునో యటం చార్తుండనై కొల్తు; న
త్వలతన్ బారము సేర్పు బాగుగఁ; బరేశా! భక్తచింతామణీ. ౫౩

మ. అలుకన్ ము న్నొకకీడు సేయ; వెఱఁ జేయం బోవు నా కన్నఁడున్;
గలుషాత్ముండను, నాదుపాపఫలముల్ గాలానుసారంబు గాఁ
గలుగన్ నే భుజియింతు; నైనను భవత్కారుణ్యపూరంబునన్
దొలఁగుం బంకము లన్ని యంచు నినుఁ గొల్తున్; భక్తచింతామణీ. ౫౪

మ. ఇది మే లియ్యది కీ డటంచు మది నూహింపంగ రాకుండు చి
క్కుదశన్, జీఁకటియందు దివ్వె బలెఁ గైకోఁ గన్గా నిన్, సుఖా
స్పద మామార్గము దోఁచు; నేఁచుదురవస్థల్ పంచబంగాళ మౌఁ;
దదమూల్యస్మృతి నిల్పు నా కెపు డనంతా! భక్తచింతామణీ. ౫౫

మ. ఫలపుష్పప్రసవాదులన్ భవదనల్పప్రౌఢశిల్పంబుఁ గ
న్నుల నానందజబాష్పముల్ దొరఁగఁ గన్గొన్, దేవ! "మా గొంటుఁజేఁ
తల నమ్మాఁ ద్రుటి నిట్టియద్భుతచమత్కారంబు; హా!" యంచు, నెం
జిలి నీ కంజలిఁ గూర్తు, నన్ బయిఁకఁ బోషిన్; భక్తచింతామణీ ౫౬

శా. అజ్ఞానంబున నల్పదుష్కృతము లెన్నైనా యుండునో కాని, నీ
యాజ్ఞన్ మీఱి రోజింగి చేసినవియే హా! లెక్కకున్ మీఱెఁ; స
ర్వజ్ఞా! నామది నిప్పులం బొరలఁ దోఁపన్ బొక్కుచున్; మామకా
వజ్ఞల్ సైఁపవె; పాపవే నితలఁ; దేవా! భక్తచింతామణీ. ౫౭

శా. ఎన్నో పాపము లాచరించితిని; న న్నేదారి రక్షించెదో?
నిన్నే తల్లిగఁ, దండ్రిగా, గురువుగా, నిక్కంపుమిత్రంబుగా,
మన్నింతు న్మది, నాయఘంబులు క్షమింపన్ గానివే; గాన, నేఁ
గన్నీ రోడిక నట్టిఁ గాళ్ళఁ బడితిం గా; భక్తచింతామణీ. ౫౮

శా. తిట్టుల్ జో దమరించి యూఁదుకొంటివిఁ, దేవేశ! యిన్నాళ్లు, ప
శ్చాత్తాపంబునఁ దప్తమై, యిపుడు నిష్కల్మషమై, మెత్తనై,
చిత్తం బున్నది; పండియుం గనిసమై చేటొంద కుండంగ, స
ద్వృత్తిం జేయవె నెయ్యపుంబరుసవేదిన్; భక్తచింతామణీ. ౫౯

శా. పిన్నం గాఁడివాఁడు నింతగ మహావేశ్యాగ్ని మెక్కించు లా
గెన్నన్ మానవజన్మ ముత్తమము న న్నత్తించి తీవజ్ఞ; న
న్నన్నా! హానికరంబు నా విస్మృతి; మహాత్మా! కాచి యేల్లుండెదో?
నిన్నే నమ్మిక యున్నవాఁడఁ జుమి; తండ్రీ! భక్తచింతామణీ. ౬౦

శా. పాపాత్ముండను; పాపసంభవుఁడ; నేఁ బాపంబులే సల్పుదున్;
బాపిన్; పావన! పావనాత్మ! నను నిష్పాపుం బొనర్పంగదే?
నీపాదంబులె దిక్కు గాని యిఁకఁ దండ్రీ! నాకు వే దిక్కు లే;
దాపద్బాంధవ! కావుకావు నను; దేవా! భక్తచింతామణీ. ౬౧

శా. కించిజ్జ్ఞత్వము మేలు కీడనుచునుం, గీడెంతొ మే లంచుఁ, దోఁ
పించుం; గావున మాకు నేర్పులుచుకో వేఁ గిష్టముల్ గష్ట; మీ
వంచన్ సర్వవిదుండవున్, హితుఁడ; వేయేయక్కటల్ మాకుఁ బ్రా
ప్తింపన్ దీర్పవె వాని నెల్లను; కృపాబ్ధీ! భక్తచింతామణీ. ౬౨

శా. ఏవో యిచ్చియు రాని లోకులును దట్టిట్టించుఁ బోర్వెట్టఁ, ద
ర్పాభవం బారసి తల్లిదండ్రులు ప్రసంతానంబు నీ రార్పరే?
నావాక్యంబు లపూర్ణభావము లసందర్భార్థబంధంబు; లో
దేవా! యుల్ల మెఱింగి కావు శరణార్థిన్; భక్తచింతామణీ. ౬౩

మ. ఫలవృక్షంబులఁ బండ్లుఁ, బుష్పములు పుష్పద్రిచ్ఛటన్, క్షేత్రముల్
బలుధాన్యంబులు గల్గ కుండినను, దద్భాగంబు శూన్యంబ కా;
యిలలో నన్ను నవంధ్యుఁ జేయఁగదవే యీశా! భవద్దృష్టికిన్
జెలువై యీ వృగుసత్ఫలం బొసఁగి; తండ్రీ! భక్తచింతామణీ. ౬౪

మ. ధనముల్, ధాన్యము, లిండ్లు, వాకిటులు, గాంతల్, సంతతుల్, వస్త్రవా
హనముల్, దోఁటలు, దొడ్లు, భూములు, సమస్తైశ్వర్యముల్ గూడ నీ
యనుకూలత్వము లేనియప్పుడు మహానర్థంబులౌ, దుఃఖవ
ర్ధనముల్; గాన నొసంగు దీవన; లనంతా! భక్తచింతామణీ ౬౫

మ ఇది మే లియ్యది కీ డటంచు మది నూహింపంగ రాకుండుచి
క్కుదశన్, జీఁకటియందు గన్వ్వె బలెఁ గ్రాఁకన్ గన్గొనా నిన్, సుఖా
స్పద మామార్గము దోఁచు; నేఁచుదురవస్థల్ వంచఁబంగాని మాఁ;
దదమూల్యస్తృతి నిల్పు నా కెఁడ; దనంతా! భక్తచింతామణీ. ౬౬

శా. దుర్వారస్థంబు నగాగ్రసంస్థమను కట్లు ల్దోఁచు స్వామీ వస్థము,
ల్లారీతిన్, గతమాగతంబుఁ బ్రకృతం బట్లఁ గన న్నీకు; నో
సిరేజాప్తహితాంగకీర్తియుగళా! నేఁ గూడకూర్మంబ; నా
నేరంబుల్ క్షమియించు; గోదుడుప్ప; తండ్రీ! భక్తచింతామణీ. ౬౭

మ. తలిదండ్రుల్, గురువుల్, సహోదరులుఁ, గాంతాసంతతుల్, బంధువుల్,
చెలు, లర్థుల్, పరమోపకారు, లతిథుల్, శిష్యుల్, ప్రభుల్, భృత్యు, లా
ప్తులు, దీనుల్, సకలాంగు లిం దెవరి నేరూపంబులన్ జూడఁగా
వలె, న ప్పట్టుల నిద్దు వారిరయుడ; దేవా! భక్తచింతామణీ. ౬౮

శా. శారీరావయవంబులం బలెఁ, బృథక్స్వానుష్ఠ్యశానోన్యస్థవి
హా గాపేత మిథస్సహాయములు గా, సర్వేశ! సృష్టించి తీ
వౌం! స్థావరజంగమాత్మకసమస్తాజాండముల్; మ న్మోటల్
చేరన్ వ్యాఘ్రవరణ్యో? ముంబ కది తండ్రీ! భక్తచింతామణీ. ౬౯

మ ఎవఁడుం దాకుఁడు గాలిచేతఁ బలె, విశ్వంబందు జంతూత్కరం
బనఘా! మృత్యువుచేత గొల్పఁబడి, మన్నై పోయెడున్; మోక్షసా
ధన మీమేను వృథా నశించు నని సంతాపించెదన్; వేగ మీ
తను వెత్తించినమే లొసంగు; పరమాత్మా! భక్తచింతామణీ. ౭౦

శా. పగ్గాలం బలె నాసల న్విషయముల్ బంధించి త న్నిద్దఁగా,
సిగ్గింతైనను లేక, సంతసిలు నాచిత్తంబు; తద్బంధముల్
ముగ్గై నిత్యసుఖంబుఁ బొందుతెరువున్ జూడంగ లేకున్న; దీ
యొగ్గు న్మానిపి, తిన్నఁజేయు మది; తండ్రీ! భక్తచింతామణీ ౭౧

మ ఒకఁడి యన్నం గబళింప నోరు దెఱచున్; గన్నం బనున్ మూయఁడు,'' వ
న్నాడి సత్యంబ; సుఖంబు లానపడెదున్; యుక్తక్రియల్ గట్ట; నీ
చెదుచిత్తంబును దివ్యనీటివడికిం జేఁబం బలెన్. నీదుక
ట్టడ శిష్టంబడఁ జేయవే దయ నఖండా! భక్తచింతామణీ. ౭౨

మ అనఘా! నీవెఱ చన్నసేతువు, దృఢంబై చుట్టినం గాక, నా
మన సక్చంచలవారిపూర మిఁక నెమ్మి నీతిమార్గంబులన్
జన కుండున్? పరమాత్మ! యెవ్వొడెట దుష్కార్యంబు నేఁ జేయఁగో
రిన, నీ వప్పుడ తోఁచి మాన్పు మది; తండ్రీ! భక్తచింతామణీ. ౭౩

శా. నాయం దొప్పులుఁ దప్పులుం గలుగు నిన్నన్ బట్టి; కాఁబట్టి న
న్నేయంశంబున కే నొరుల్ వొగడ, నిన్నే యంచు మోదింతు; న
ట్లే యేరేఁ దెగడంగ, నన్ననుచు, మాయింపంగ నాతప్పు, ని
న్నాయయ్యా! బలిమాలుకొందుఁ; బరమాత్మా! భక్తచింతామణీ. ౭౪

మ. పదిలంబై యురుతన్ దనర్చుసరమున్; బల్బొట్టులన్ విస్మృతిన్
వెదుకం బూనినవానిచందమున, నే విజ్ఞానహీనుండనై,
హృదయాంభోజమునందుఁ దేజరిలు నిన్నెందెందొ భావింతు; నె
మ్మది నిం జూడఁగ జ్ఞానలోచనము నిమ్మా; భక్తచింతామణీ. ౭౫

శా. ప్రాణాపాయమునందు వీడుదురు భార్యాపుత్రమిత్రాదులున్;
బ్రాణత్యాగమునప్పుడున్ విడువ వాపద్బాంధవా! నీవు; నా
ప్రాణం బస్థిర; మంత్యవేళ నను సంక్రాంతున్, భవద్ధ్యానపా
రీణస్వాంతు నొనర్పు; మోహఘవిదారీ! భక్తచింతామణీ. ౭౬

మ. గెలిపింపంగదె ధర్మ మెల్లపుడు; రక్షింపంగదే దీనులన్;
గొలిపింపంగదె నీపదాంబుజములన్; కుయ్యాలకింపంగదే;
తలఁపింపంగదె నీదుప్రేమ; మపరాధంబుల్ క్షమింపంగదే;
వలపింపంగదె నిన్నెవరి మెద? దేవా! భక్తచింతామణీ. ౭౭

శా. ధర్మత్త్వంపుఁబాడిమీఁదఁ గద ధాతా! సర్వలోకంబులన్
నిర్మాణం బొనరించినాఁడవు; సహింతే మూలబంధం బరయో
దుర్మార్గుల్ చెడఁ గోర్చుచుండఁ గని తద్గర్వంబు, బ్రహ్మాండముల్
నిర్మూలక్షితిజంబు లౌఁ గదవె తండ్రీ! భక్తచింతామణీ. ౭౮

భగవదుపకారస్మృతి.

—o—

శా. ప్రాలేయాచలతుంగశృంగములపై భాగంబునందుండి యీ
భూలోకంబున దూఁకువాకఝరిఁ దుంపు లెన్ని సంధిల్లెనో,
యా లెక్కన్ సరి దేల్చు మేటిగణకుం డష్వాఁడొ, కా కేఁ డిఁకన్
జాలుం దేవ! భవత్కృతోపకృతు లెంచన్? భక్తచింతామణీ. ౪౯

శా. ఎన్నో తప్పిన ప్రాణగండములు నా దేయత్నమున్ లేకయే;
చెన్నంటుల్ చెలువం దలంచిన, లభించెన్ మేలు లెన్నేని; నీ
కన్న న్నీవినిఁ గారణం బెవరు పైగాఁ? బిల్లలం దల్లిలా
గన్నం దేమఱ; నెట్లు నిన్మఱతుఁ? దండ్రీ! భక్తచింతామణీ. ౫౦

శా. అన్నంబుం దుదకంబునందు, గృహశయ్యాయానపీఠంబులం
దు, న్నానావిధలీలలం, దఖిలమందు న్మృత్యువే తోఁచు; నో
యన్నా! మాకు నిమేషమున్ బ్రదుక శక్యంబే స్వశక్తిన్ భువిన్?
న న్నీవే బ్రతికింతు గావఁగ లనంతా! భక్తచింతామణీ. ౫౧

మ. ములుతోడన్ ములు పుచ్చునట్లు; కరుణాంభోరాశి! నాకీడులం
బలుమా ఱీవు తొలంచినాఁడవు మహావస్తుల్ ప్రయోగించి; నేఁ
డలియన్ లే కుపకార మప్పటిమహత్త్వన్ దూఱితిన్ ని; న్నయో!
తులువన్, సైఁచవె నన్ను దీనజనబంధూ! భక్తచింతామణీ. ౫౨

శా. స్పందంబుల్ మొదలౌ నిమిత్తములచే, స్వప్నాదులన్, సన్నగా
ముందే నాకు భవిష్యదర్థములఁ బూర్వం దెల్పు; దక్కాట ని
బ్బందుల్ రాఁగల వన్న, నిన్ దలఁచుకున్ బ్రార్థించి, నీచాటునన్
ముందున్ వానికిఁ గానరాక; పరమాత్మా! భక్తచింతామణీ. ౫౩

శా. ఆపత్సింధువునం దగాధ మగుచో నట్టిట్టు లేఁ గొట్టుకోం,
జేపట్టం గన జూపి రాదగ భయాధీనుండనై, యార్తర
క్షాపారీణ! కృపానిధీ! యభయహస్తం బీవె దేవా! యనన్,
నాపై చెప్ప గదల్పవే దిగులు డిందన్? భక్తచింతామణీ. ౨౪

శా. ఏ డేండ్లప్పుడు నాదుతండ్రి, పదొకొం డేండ్లప్డు నాతల్లి, సై
దోడు, న్నన్నను, నీపదాబ్జములపై దుఃఖించుచున్ వైచి పో.
నాఁ డారంభము, తండ్రి, తల్లి, గురుడున్, దైవంబునై, మాకు నే
కీడు న్రాఁదగ యుండఁ బ్రోచితి వనుర క్తిన్; భక్తచింతామణీ. ౨౫

మ. పరసిద్ధాంజన మిచ్చి యంధతను మాన్పన్, విష్ణు సేవింపఁ ద
త్పరతన్ మానవుఁ; డక్షు లాదిగను సర్వం బిచ్చి రక్షించునిన్
స్మరియింపం, డకటా! కృతఘ్నతను; యుష్మజ్జ్ఞానభూమప్రథన్
పరికింపంగదె మా తమోభరము; తండ్రీ! భక్తచింతామణీ. ౨౬

మ. నిముసం బేమఱినన్ సమస్తజగముల్ నిర్మూలమౌఁ గావఁ బ్రో,
ద్యమ! నీ కెప్పుడు నాల్ప వెప్పుడును; నీ కవ్యంబు లేదిక్కుఁ గా
వమి, నీభక్తులవిన్నపంబు లెపు డేనం బ్రేమ నాలించి నే
మము చేకూర్తువు; నిన్ను గొల్చెద మహాత్మా! భక్తచింతామణీ ౨౭

మ. నిదురం గల్పన చేసి, దానిఁ బలసన్ దేహంబు, డెందంబుఁ, బ్రి
త్యాదయంబున్ సడల్త్రత్త నవ్రైదుగతిన్, దుఃఖాదులన్ సర్వదా
మది. మై, సోఁకక యుండ, మాకు మఱి పన్మందున్ బ్రిపాదించు; తె
ల్లెది నీసృష్టి, జగద్ధితార్థ మది; తండ్రీ! భక్తచింతామణీ. ౨౮

మ. “అడుగ న్మానిపఁ బెట్ట దమ్మ” యనుసామ్యం బారయన్, నీకు మా
యెడలం గల్గినప్రేమకు న్మితులఁ దండ్రీ! యద్భుతం బయ్యెడున్;
బుడమిన్ మే ముదయింపఁ గాకమునుపే, భూతేశ! కల్పింపవే,
కుడువం, గట్టఁ, దొడఁగన్, సమస్తమును మా కున్? భక్తచింతామణీ. ౨౯

మ. అయయారో! మీ మతిమార్గచిత్తులము గామా? కన్ను, గాల్, గూడు, గు
డ్డయును, లేకార్తిని బొందువాండ్రిం బలుగుండ్రిం గాంచుచున్, మాకు న
ట్టరయువస్థల్ దొలఁగించునీదయకుఁ దుష్టిం బొంద, కత్యాశ నె
న్నిరొ వాంఛింతు; మమ్మెల్ల నేమిటికిఁ దండ్రీ! భక్తచింతామణీ. ౯౦

ఉదయప్రార్థనము.

మ. అవివేకాంధతమోనిరాకరణదివ్యజ్ఞానచక్షుఃప్రదా!
భవరోగార్తమహౌషధప్రవర! జగద్బాహ్యాంతరవ్యాపకా!
రవికోటిప్రతిమాన! నైగమశిరోరత్నాయితాంఘ్రిద్వయా!
భువనాధార! పురాణపూరుష! స్వయంభూ! భక్తచింతామణీ. ౯౧

శా. చైతన్యాగ్రమరీచిగుచ్ఛకళికల్, సమ్యక్ప్రకాశం బయ్యెడుఁ
జేతోవ్యోమతమఃపరాగము; నిశి స్లీనంబౌ మద్దుష్ప్రవృ
త్తివ్రాతం బక్షిసరోజకుట్మలదళాగ్రంబుల్ గదల్పన్; మహా
శాతండంబున కళవత్తు తెగయున్; సద్భక్తచింతామణీ. ౯౨

మ. అవనిం బాఁతిన టెంక పాతుకము, నూత్నాంకూరమున్, మోకయున్,
జివురుల్, గొమ్మలు, నాకులుం, బువులుఁ, బిందెల్, గాయలుం, బండ్లు, ను
ద్భవ మావృక్షము నైంద్రజాలికునలెం బన్నిద్రి వేల్పుల్, శ
యపరూఢం బగువిశ్వముం దెలుపు; దేవా! భక్తచింతామణీ. ౯౩

మ. జనసంచారము పూర్తిగా నడఁగి, నిశ్శబ్దంబుగా నున్న వ
ర్తనముఁ యామికులోకన్, నివయసంతానంబు గాఢప్రసు
ప్తిని లీనం బగురాత్రి యెల్ల, జడ మాదేహంబు జాగ్రత్తతో
నవపాయంబుగఁ గాచివాఁడవుగదయ్యా! భక్తచింతామణీ. ౯౪

మ. ఘనుఁడా లోఁగిలిచి, తొట్టెలో నునిచి, మజ్జ న్మిర్చి జోకొట్టుచున్,
గను మాయం, గను గర్గి తల్లి, నినువుం గాపాడుచుందాన. భో
జనముం, దల్ప మనుగ్రహించి, పవనస్పర్శంబునన్ నిద్రపు
చ్చి, విసిం గావలి గావె మాకు? కుణరా! భక్తచింతామణీ. ౯౫

మ. మునునే భ్రూణమ నొచు, మాతృజఠరంబుం జొచ్చి యున్నట్లు, శ
య్యను రేయెల్లను నిద్రి నుండి యుదయం బైనట్లు మేల్కాంటి; నా
కనులం బాపజగంబుఁ గన్గనక మున్, గన్గొందు మే లొందఁ, బా
వనముల్ తావకపాదపద్మములు; దేవా! భక్తచింతామణీ. ౯౬

మ. తిరుశాఖం గుసుమంబులం బలె, భవత్కారుణ్యమూలంబునన్,
వరదా! మద్రసనం జనించినలవద్వాక్యంబులన్, నీపదాం
బురుహద్వంద్వము శర్వరూప! యిడ నేఁ బూజింతు నీవేకునన్ ;
బరిపాలింపవె పాపముల్ వొరయ కుండన్; భక్తచింతామణీ. ౯౭

శా. గూఢటం బిచ్చుకకందు వెల్లవు దనుంగుందల్లి ధ్యానించుచున్,
దోరిటి న్విచ్చు వడేమి తెచ్చినను. సంతోషంబు, శర్వాపమున్,
బాటిల్లంగను; నట్లు నీడల మద్భావంబు గావింప, ని
ష్కాటిల్యాత్మతఁ గొల్తు ని న్నదయ; మిాశ్వా! భక్తచింతామణీ. ౯౮

మ. ఎరకుం బిల్లలఁ దల్లికోడివలె, ను పెంపొందేఁ బగ గ్రీశ్వ దీ
శ్వర; మే లోర్వక మాయగద్ద యొడఁబావం జాచెడి నమ్ముఁ; ద
త్తరపాదాహతి సోఁక కుండ, నను రెక్కల్ గప్పి కాపాడ, నీ
చరణద్వంద్వము నాశ్రయింతును సదా; సద్భక్తచింతామణీ. ౯౯

మ. తెలవారెన్; గను చూడఁగల్గె; నయినన్, దేవ! జగం బంతటన్
జలదచ్ఛన్నవధఃకుహూరజని సేచందం బటుల్ మందుని
వ్కల నే మున్నది గాన రాదు; నను సంధకారియు. భిదంబుగా
మెలఁగింపంగదె జ్ఞానమై యెపుడు; సామి! భక్తచింతామణీ. ౧౦౦

సాయంప్రార్థనము.



శా. భావాతీత! భవాబ్ధిపోత! కరుణాపారీణ! దీనావనా!
సేవాప్రీత! పరాత్పరా! శుభకరా! చిద్రూప! సర్వేశ్వరా!
దేవా! నిత్య! నిరామయా! నిరుపమా! దివ్యాద్భుతప్రాభవా!
జీవాధార! ముముక్షుహృత్పుటనివాసీ! భక్తచింతామణీ. ౧౦౧

మ. తొఱఁకు ల్మాని కులాయకూలములు పుల్గు ల్వోలె, మానావుల్
దెలుపిం జేసిక, నీదు సుగ్రహముఖస్తోత్రం జేరుకొన్నారు వి
ప్రతి మాగీములు; కోటిపాపదళలం ద ప్పొప్పు లే మున్నవో,
రొణుకే నీ; కపరాధముల్ సయిఁపు; తింద్రా! భక్తచింతామణీ ౧౦౨

మ. మునిమా పాటలు మాని, బిడ్డఁడు గృహాంబుం జేర, పై నిండ నం
టిన కెందూళికిఁ బట్టి యొత్తపడి, వానిం బోరుకాడింపదే?
దిన మెల్లం గలుషంబులే సలిపితిం; దేవా! మహాపాతకున్;
నను ధాతాత్ముజుఁ జేయవే కనికరానన్; భక్తచింతామణీ. ౧౦౩

మ. ఎదురన్ భూతపిశాచముల్ నిలుచునట్లై, ఘోరదుష్కృత్యముల్
హృదయాదర్శనమునందు బింబితములై, యీరేయి నాకంటికిన్
నిదురం బాపెడు నంచు బెగ్గిలుచు, నే నీనామమంత్రంబు ముం
తిరి యుచ్చాటనకై జపించెదను; దంద్రా! భక్తచింతామణీ. ౧౦౪

మ. ఉదయంబం బాది, మహోత్తరోపకృతు లెన్నో చేసితీ విశ్వరా!
మద హైన్యం గదలింప శక్తులమె దేవా! నీ వుపేక్షించినన్?
సదయా! కంటికి రెప్పలా గనుని మేషం బీవు తో డ్పాటచే,
ముదిమం బర్యోయను లేదు; కావున నమస్కృతుల్? భక్తచింతామణీ. ౧౦౫

శా. పొల్లన్ దంచినటుల్, మదీయకరణంబుల్ స్వప్రవృత్తిన్, దివం
బెల్లం జూపెను నీరసక్రియలయం; దీశా! వృథా గాసిలెన్;
దల్లోపంబులు సైఁచి, భద్రముఖనిద్రం దేర్చి రక్షింపవే,
యుల్లం బిప్పుడు వేఁడెదన్ నినుఁ; గృపాళూ! భక్తచింతామణీ. ౧౦౬

మ. ఇను వస్త్రాద్రికిఁ బంచి, చీఁకటిని సైరెక్కించి, తమ్మిన్ మొగి
డ్చినలా, గీనిపి తెల్వఁ దోలి, నిదురం జేపట్టి రప్పించి, నా
కనుల న్మూయుము; నీకుఁ గాలవిక్రియల్ గా వచ్చెదుఁ; గాన, శ్రే
మను గాపాడవె నన్ను రేయి; పరమాత్మా! భక్తచింతామణీ. ౧౦౭

మ. వెలుఁగున్, జీకఁటె, నీకు నొక్కటియ మూవే; కిల్లకే చీఁకటిన్
దెలియం జాలినకన్ను లిచ్చితివి; తండ్రీ! నీకు లేకుండునే;
పలు సైనం గనవచ్చుఁ జీఁకటిని, గొండ న్మించి; నీకంటికిన్
గలదే మాటు? మనంబె చూచెదు గదన్నా? భక్తచింతామణీ ౧౦౮

మ. పరదేశంబున కేగుచున్, జనుఁడు యావద్వస్తుసామగ్రియున్,
బరమస్నేహితుచేతి కిచ్చి చను విశ్వాసంబుచే; నట్లు ని
ద్దుర వో మండిన నేను, నా తెలివియున్, స్థూలంబు, సూక్ష్మంబు, నీ
కరమం దుంచితిఁ; జింత లేదు మది కింకన్! భక్తచింతామణీ. ౧౦౯

మ. తెలివి న్వీనిని వాడుకొ మ్మనుచుఁ గ్రొత్తన్ నీవు నా కిచ్చిన
ట్టుల, నే నిద్దుర వోవుచు న్మరల నిచ్చో నీకు నర్పించితిన్;
వెల హెచ్చైనవి పాడు చేసి తని వాని న్నీవె కైకొందొ? న
త్యలుకన్ వెండియు బాగుఁజేసి యిడుదో; సద్భక్తచింతామణీ. ౧౧౦

మ. బడలె న్మేను; నఖిలేంద్రియంబు లలసెన్; ప్రాణంబు లాయాసముం
బడెఁ; గొండంతలు బర్వులై నిలక ఱెప్పల్ వాలెడున్; రేణువుల్
పడిన ట్లౌఁ గనులన్; జగంబు మునుచున్ ధ్వాంతంబు; వాకుల్ తడం
బడెడున్; బూనెడు నిద్ర నన్ శరణు దేవా! భక్తచింతామణీ. ౧౧౧

ఆశీస్సు.

మ. "ఫలవృక్షంబులఁ బండ్లు, బావ్వము" లటన్ బద్యంపుమాత్రార్థశా,
ఫలియింపించితి వీశతం బిటు రచింపం బద్యముల్; గాన నా
వలనన్ స్నేహకపేర్చు బిడ్డ కిడుదుర్ ప్రోత్సాహదవాముఁబు; వ
ర్ధిలు నీచే నతఁ డెల్ల శ్రేయములఁ; దండ్రీ! భక్తచింతామణీ. ౧౦౨

మ ఉను ఉండంగ నొనర్చు కోపవలెఁ గదా, యుష్మత్ప్రసేవన్ నరుఁ;
డనమర్థుండ; మహత్కృతుల్ సలుపలే; నాచంద్రతారార్క మ
ల్లసిలన్; నే శతకాముదిప్రసవమాలన్ గాన్క గావించెదన్;
వమరాయ గ్రథితార్పితంబు గొను; దేవా! భక్తచింతామణీ. ౧౦౩

భ క్త చిం తా మ ణి.

ఆ త్మ శతకము.

ఇష్టదేవతా ప్రశంసనాదికము.

శా. శ్రీవిశ్వోద్గతిహేతువై, నిరవధిప్రేమంబునన్, శీతల
త్వావిర్భూతి జలంబులందు బలె, నాహ్లాదాప్తి వహ్నిం బలెన్,
గావించెన్ సుఖ మెల్లజంతువులకున్ వ్యాపారికం బెవ్వఁడో,
యావేల్పు న్నిను సన్నుతింతుఁ; బరమాత్మా! భక్తచింతామణీ.

శా. ఛందోవ్యాకరణాదిలక్షణవిశేషజ్ఞానలేశంబు నా
యందుం గల్గకయున్న, చిన్నతనముం దల్చించి పద్యంబు ల
న్పొందపెంపుమను, కొండి కేఁ డుపనిషత్ప్రత్యంశప్రదాయాదులన్
ముందుఁగా న స్ఫురింతు నిస్తులరుచి వింతల్; భక్తచింతామణీ. ౨

శా. నాలో నాక మహాద్భుతం బగు జగన్నాథా! త్వదీయక్రియల్;
ఱేల మ్మానసమాత్మబీజముచలెన్, నీ వృపా నాయందు నుం;.
తేలా గానది ముం దెఱుంగ నది; యాస్థై నీకృపం బద్యమై
వ్రాలెం జక్కనివ్రాలమొక్కనవలెఁ; దేవా! భక్తచింతామణీ. ౩

మ. జనకుం డీప్సితవస్తు వుంచుకొని హస్తంబం, దదో చెప్పి, యి
ట్లని వస్త్వేఁడిన నీ కొసంగుదును దాయం బం చ దప్పించు బి
డ్డనిచేఁ; బట్టు పరా లిడం దలఁచి, మాట ల్పొనినా కేదొ యీా
పాను దోఁపెం; దలిగించుకొందు; పరమాత్మా! భక్తచింతామణీ. ౪

ఈశ్వర స్తవము.

మ. ఒకట న్వేలకొలఁ దిట్లు పెక్కువిడి, పై కొక్కండు గన్పట్టచి
త్రికరండం బెదఁ దోఁచు, గోదవి, నిశాంతంబునన్, శరీరంబు, నం
దొకమాత్రంబును గారణం బరయ; నోహో సృష్టి! యన్నింట నుం
దుకొనా లో బలి సాక్షివై; సుజనబంధూ! భక్తచింతామణీ. ౫

శా. వ్యోమంబున్ గ్రహతారకావలి, నిలం బుష్పాలిఁ, గై సేసి మున్,
స్వామీ! నీవు కృపాతిరేక మిటు చేసాఁ డైతివో రోదసిన్,
నీమాహాత్మ్య మహో! యలం క్రియ యటే నేఁడున్ గనన్ వచ్చుఁ; ద్వ
ద్ధామం బారయ విశ్వశోభన; మనంతా! భక్తచింతామణీ. ౬

మ. తనమా తీఁగలకాళ్ళతుం దగిలి బందం బయ్యెడుం గాని, గూఁ
టను కెందుం జరలాడుచెద్దిమెయి కంటం గాన; మట్టి వోవ
ర్చినయీలోకము నీకుఁ దాఁక దెప్పుడుం; గ్రీడింతు వీ విందు; విం
త! వనుంబోఁటికిఁ గాలిబొండ; పరమాత్మా! భక్తచింతామణీ. ౭

శా. వేలార్, లతలుం, గో, ట్లసంఖ్యములు, నబ్ధిన్ పష్ఠధారాళు లై,
ట్లాలా గెందుఁ దదంశమల్ గనుకఁ దాదాత్మ్యంబు దా మొందునో
కాలం బైనపు డాత్మ, లాపరము కేఁ గాంతున్, జగద్వ్యాప్తకున్
లీలం దిప్పెడుకీలుకాని నిమఁ; దండ్రీ! భక్తచింతామణీ. ౮

శా. ఏయాకుం దొలఁగన్న రాకులను నా న్నిగెల్, మహాశిల్పులున్
జేయన్ లేనివిశాలగుగ్గాండ్లు క్రిమిచేఁ జేయించి, యందుండి దోం
తో యండం బగుజాతుఁజల్కలను బాధిదుర్భావ మొందించునో,
యాయాశ్చర్యద్భుతకర్త వీవెకద; దేవా! భక్తచింతామణీ ౯

మ. ఎవరత్యద్భుత మే మొనర్చినను, దా మెంతేసి యుద్గ్రంథముల్
కవనం బల్లిన, వ్యాఖ్య చేసినను, సంగ్రామంబు సంగంబులం
దాఁతిం గెల్చిన, విస్ఫురన్మహిమ లెన్నేఁ జూపినన్, లోకమం
దవి యన్నింటికి నీవ కర్తకుఁడ; వీశా! భక్తచింతామణీ. ౧౦

మ. మొయిలుం జంద్రుఁడుఁ జుక్క లొండొకటిపైఁ బొల్పొంగఁ దుందవ్వగా;
నయినం జూడఁగ కన్ని యొక్కెడన యున్నట్లవ్వి గన్పట్టు; బ్ర
హ్మయు, విష్ణుండును, రుద్రుఁ డీవు సమలా? యత్యున్నతస్థుండ వ
య్యయు! నీ వందఱకు న్నియంతవుగదయ్యా; భక్తచింతామణీ. ౧౧

మ. జగమున్ జూచిన, దేహముం గనిన, దేజప్పాన మార్ధ్వంబు; లు
ట్లగుటం జుక్కలు దేవదేవ! భవదీయాస్థానసింహాసన
స్థగితప్రోజ్జ్వలవజ్రరత్నము లని నే శంకింతు; నర్వోన్నతం
బగు నీ వుంటను గాద కొల్వు నఖిలంబున్? భక్తచింతామణీ. ౧౨

మ. ఖరశంబుల్ హరిచందనద్రుమము లీపృథ్విం; దృణం బెల్లచో;
నరుడంతో కనకంబు; చౌకిమము; మణ్యాళ్మంబు లిక్లేఁగదా!
పరిశీలింపఁ బ్రయోజనానుసరణిం ద్రవ్యవ్యాప్తి దీపించు; న
బ్బుర మిం కెంతటిబుద్ధిశాలివో! వ్యయాంభూ! భక్తచింతామణీ. ౧౩

శా. రాకాశారదచంద్రచంద్రిక, మహోగ్రగ్రీష్మమధ్యాహ్నదు
ర్లోకాదిత్యనుదుస్సహాతపముఁ, గారుణ్యప్రతాపంబు లే
లోకారాధ్యున, కాముహాప్రభుని నాలో నిమ్న ప్రాకింతు, మా
త్మైకావాప్తికిఁ, బాపశాంతికిని; దేవా! భక్తచింతామణీ. ౧౪

మ. జ్వలనజ్వాలలకన్న, మృత్యుముఖదంష్ట్రాశ్రేణికన్నన్, విశృం
ఖలకల్పాంతపయోధరస్ఖలితనిర్ఘాతాళికన్నన్, మహా
జలరాశ్యుత్థితబాడబానలశిఖాజాలంబుకన్నన్, భయ
స్థలముల్ నీబొమముళ్లు గావె? పరమాత్మా! భక్తచింతామణీ. ౧౫

మ. దానంబందు దధీచిఖేచరశిబుల్; తాశేశకానీనసం
తానాంభోధరకామధేనువ్రలుఁ, జింతారత్నమున్, ముఖ్యముల్;
నేనం దొక్కట నిన్నుఁ బోల్చితిని; దండ్రీ! నైఁపు నాతప్పు; మో
క్షానందప్రద! నీకు నీవె సరి; దేవా! భక్తచింతామణీ. ౧౬

మ. నృపుచిత్తం బొకరీతి నుండఁ, గ్రియ వేఱొలాగు గావచ్చు; నా
విభవుల్ వేగురమింగుగా జరగెడున్; విశ్వేశ! నీయిచ్ఛకున్
విపరీతంబు ఘటిల్ల, దంతకును నీవే గాక; నాపైఁ భవ
త్కృపయున్నన్, జెలు వెట్లు గాకగునటిందండ్రీ! భక్తచింతామణీ. ౧౭

మ. సమయం బొక్కటి లేదు; కేలొకటివాక్చాతుర్యముల్ వల్దు; లం
చము పంతం బనరాదు; గొప్ప, కొలఁ, దంతంబుగూడ; దౌరా! యెం
తమహారాజవు నిందు వాదరముతన్ మాచిన్నపం; బెల్లడం
బము పల్పాధిపులందు తోఁచుఁ; బరమాత్మా! భక్తచింతామణీ. ౧౮

శా. ఆశాబంధము లన్ని యూడ్చి, యనురాగామ్రప్రవాళాళి నిం
తో శోభిల్ల ఘటించి తోరణములన్, దుష్టి శ్రద్ధాలేపన
పాత్రీ స్వాస్థ్యం బొనగూర్చి, భక్తిమయదీపం బుంచుమా నిందిరా
తోత్కంఠంబుల్ గద వాసయోగ్యములు నీకున్? భక్తచింతామణీ. ౧౯

శా. దూడం బేయవి యార్ద్ర పాత్రటను, దోడ్తో ధేను వంభా యనన్;
గూడం బాలును నర్పె మోదరిగినన్; రూపించ నీవాని పై
నీడెందం బిటు లందు పంచుఁ జెలువన్ శిక్షించితో యట్లు? నీ
జాడల్ నీపనులందె చూపటులు; నీశా! భక్తచింతామణీ. ౨౦

శా. ఆకాశంబును, భూమి, యన్ భ్రుటలు రెం; దం దెల్ల నీశక్తియున్,
